విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 22, ఏప్రిల్ 2023

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి సోమవారం ఉదయం కొడిమి, ఆలమూరు లే అవుట్లను సందర్శించారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమానికి మే నెలలో నిర్వహించనున్న మెగా గృహ ప్రవేశానికి ఆలమూరు లే అవుట్ లో ఆర్సీ లెవెల్ కు చేరుకున్న 406 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కూలీలను ఎక్కువగా సమీకరించి అనుకున్న సమయానికి లే అవుట్ ను సిద్ధం చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. కోడిమి లే అవుట్ లో బేస్ మెంట్ స్థాయిలో ఉన్న నిర్మాణాలను త్వరగా ఆర్సీ లెవెల్ కు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హౌసింగ్ పీడీ కేశవ నాయుడు, ఆర్డీవో మధు సూదన్, తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, హౌసింగ్ డీఈ కృష్ణా రావు, ఈఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

మానవాళి ప్రగతికి ప్రకృతే జీవనాడి

విశాలాంధ్ర -జెఎన్‌టియుఏ: ప్రకృతి మానవాళి ప్రగతికి జీవనాడి అని మున్సిపల్ డెప్యూటీ మేయర్ కోగటం విజయ భాస్కర్ రెడ్డి, అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ఎం. అనంత రాముడు పేర్కొన్నారు. శుక్రవారం అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో పర్యావరణం, శారీరక దృఢత్వం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. అంతరించిపోతున్న మొక్కలను కాపాడుకుంటూ.. కాలుష్యం నిర్మూలన చేపట్టేందుకు ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలన్నారు. అనంతరం ఎస్కేయూ యూనివర్సిటీ ఫిజికల్ అసిస్టెంట్ డైరెక్టర్ బి.జెస్సి మాట్లాడుతూ..ఆధునిక ప్రపంచంలో ప్రతి మనిషి జీవన శైలి మారిపోయిందని, ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై దృష్టి పెట్టి వ్యాయామం, యోగ, క్రీడలు , ఆరోగ్యకరమైన ఆహారం వల్ల శరీర దృఢత్వాన్ని పొంది సంపూర్ణ ఆరోగ్యానికి పొందాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా వి. మూర్తి రావు ఖోకలే , నైపుణ్యాభివృద్ధి సంచాలకులు డా. ఏం. సురేంద్ర నాయుడు , వైస్ ప్రిన్సిపాల్ డా. బి. రామసుబ్బారెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

జై భారత్ సత్యాగ్రహ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఉరవకొండ: బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా 24న విజయవాడలోని జింఖానా గ్రౌండ్స్ లో జరిగే జై భారత్ సత్యాగ్రహ సభను జయప్రదం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వడ్ల ఆంజనేయులు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఆర్ చెన్నప్ప పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహం ఆవరణలో సత్యాగ్రహసభ పోస్టర్లను విడుదల చేశారు. ఉరవకొండ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఓబులేసు, మైనార్టీ నాయకులు అబ్బాస్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జిల్లా జట్టుకు క్రీడాకారుడు ఎంపిక

విశాలాంధ్ర-తాడిపత్రి: ఆర్డిటి క్రికెట్ క్యాంపుకు చెందిన టి మహేంద్ర రెడ్డి సీనియర్ జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడని ఆర్డిటి క్రికెట్ కోచ్ భార్గవ్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ నుంచి ఈనెల 26 వరకు కడపలో జరిగే అంతర్ జిల్లా టోర్నమెంట్లో పాల్గొని క్రీడల రాణించి విజయం సాధించాలని ఆకాంక్షిం చారు. అంతర్ జిల్లాకు టి మహేంద్ర రెడ్డి ఎంపిక పట్ల ఏటీఎల్ రామాంజనేయులు, సీనియర్ కోచ్ సాదిక్ వలి హర్షం వ్యక్తం చేశారు.

స్వచ్ఛమైన నీరు అందించడం మన బాధ్యత

విశాలాంధ్ర-రాప్తాడు: గ్రామాల్లోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే జల్ జీవన్ మిషన్ లక్ష్యమని ఎంపీడీఓ సాల్మన్ అన్నారు. శుక్రవారం రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో రైజెస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా పంచాయతీలో 15మందితో తాగునీరు, పారిశుద్ధ్య కమిటీలు ఏర్పాటు చేయించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ వెంకటేష్, రైజెస్ ఎన్జీఓ కోఆర్డినేటర్ షర్మిల, ఐఈసీ ఎక్స్పర్ట్ శ్రీనివాసులు, .ఆర్డబ్ల్యూఎస్ ల్యాబ్ అసిస్టెంట్ కిరణ పాల్గొన్నారు.

వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాల కు సంబంధించి బకాయి పడ్డ వసతి,విద్యా దీవెన మొత్తాలను తల్లుల ఖాతాల్లోకి జమ చేయకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుందని తెలుగు నాడు విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు బి.రాజశేఖర్ అన్నారు. శుక్రవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత తెలుగు దేశం ప్రభుత్వంలో ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ మంజూరు చేసేదని అయితే వైసీపీ ప్రభుత్వం ఎంటీఏ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ తీసేయడం, విదేశీ విద్యను పూర్తిగా తీసివేయడంతో విదేశీ విద్య చదువుకునే విద్యార్థులకు శాపంగా మారిందని ఆరోపించారు.

ఈద్గా మైదానంలో పరిశుభ్రత పనులు

విశాలాంధ్ర-ఉరవకొండ: రంజాన్ పురస్కరించుకొని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకునేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం పరిశుభ్రత పనులు చేపట్టారు .ఈద్గా వెళ్లే దారిలో పిచ్చి మొక్కలు,కంప చెట్లు పెరగడంతో వాటిని తొలగించాలని సర్పంచ్ లలితను,ఈఓ గౌస్ కు ముస్లిం సోదరులల విజ్ఞప్తి మేరకు గ్రామ పంచాయతీ సిబ్బంది పరిశుభ్రత పనులు చేశారు.

పాఠశాల బస్సు కిందపడి విద్యార్థి దుర్మరణం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం మండలం చాపిరి గ్రామంలో ఓ ప్రయివేటు పాఠశాల బస్సు చక్రాల కిందపడి విహాన్ (4) దుర్మరణం చెందారు. శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ఈ సంఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. చాపిరి గ్రామానికి చెందిన మధు, వాణిలకు ఒక్కగానొక్క కొడుకు విహాన్. కళ్యాణదుర్గం లోని జ్ఞాన భారతి ప్రైవేట్ పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్నాడు. ప్రతిరోజు పాఠశాల కు చెందిన బస్సు గ్రామానికి వచ్చి పిల్లలను తీసుకెళ్తూ ఉంటుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం పాఠశాల సమయం ముగియగానే విద్యార్థులను చాపిరి గ్రామానికి వదలడానికి వెళ్లిన బస్సు పిల్లలందరినీ కిందకు దింపింది. అయితే విహాన్ మాత్రం అదమర్చి బస్సు వెనక చక్రాల కింద పడిపోయాడు. డ్రైవర్ చూసుకోకపోవడంతో విహాన్ చక్రాల కింద నలిగిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తులు డ్రైవర్ను అదుపులోకి తీసుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. కళ్యాణదుర్గం రూరల్ ఎస్సై సుధాకర్ సంఘటన స్థలానికెళ్లి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పేకాటస్థావరంపై దాడి... నగదు స్వాధీనం

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని గాండ్లపర్తి గ్రామ పరిసరాల్లో కెనాల్ పక్కన ముళ్ల పొదల మాటున పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేసి నిందితులను అరెస్టు చేశామని ఎస్ఐ పీవై ఆంజనేయులు తెలిపారు. పక్కా సమాచారంతో శుక్రవారం తన సిబ్బందితో వెళ్లగా జూదం ఆడుతున్న వారు పారిపోవడానికి ప్రయత్నించారన్నారు. తన సిబ్బంది సహాయంతో 8 మందిని పట్టుకోగా మరి కొంతమంది పారిపోయారన్నారు. పట్టుకున్న వారి వద్ద నుండి రూ. 1,02,300 నగదు, 10 సెల్ ఫోన్ లు, 6 మోటార్ సైకిల్స్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

Anantha Lakshmi
INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
(Approved by AICTE, New Delhi, Accredited by NAAC & Affiliated to JNTU, Anantapur)

RECRUITMENT NOTIFICATION

APPLICATIONS ARE INVITED FOR FOLLOWING POSTS

Post	Department	Qualification
➢ Professor ➢ Associate Professor ➢ Asst Professor Diploma ➢ Sr. Lecturer ➢ Lecturer	CSE, CSE(AIML), CSE (DATA SCIENCE), ECE, ECE(VLSI), EEE, MCA, MBA Mathematics, Physics, Chemistry, English	Qualification and Experience as per AICTE Norms

Note: Candidates with Ph.D, M.Tech., with CSE, AIML & Data Science is Preferred.

Faculty with NAAC & NBA Accreditation knowledge will be preferred send hard/soft copy of resume with all valid certificates of qualification and experience to given address on or before : 24/04/2023

Sd/-PRINCIPAL

E-MAIL: principal@alits.ac.in,
NEAR S.K. UNIVERISTY, ITIKALAPALLI (V),
ANANTHAPUR (DIST) A.P.-515721

మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం...దేశాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-శింగనమల: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై శింగనమల మండల కేంద్రములో సిపిఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు అధ్యక్షతన ప్రచార జాత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, నియోజకవర్గ కార్యదర్శి టి నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిన్నప్ప యాదవ్ హాజరై పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా కరపత్రాల పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజావ్యతిరేక నిరంకుశ విధానాలను అవలంబిస్తూ పల్లెలో మతకల్లోలాలు సృష్టిస్తూ కక్ష్యలు కార్పాణ్యాలు దళితులపై దాడులు, తప్ప దేశవ్యాప్తంగా అభివృద్ధివైపు ఏమాత్రం దృష్టి సారించడంలో మోడీప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు మోడి ప్రభుత్వం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని విభజనహామీలు, అనంతపురములో సెంట్రల్ యూనివర్శిటి నిర్మాణంలో వైఫల్యం, కడపఉక్కు పరిశ్రమకీ నిదులు ఇవ్వడంలో వైపల్యం, పోలవరం నిర్మాణం, విశాఖ ఉక్కు ఆంధ్రులహక్కును కాలరాయడమే కాకుండా విశాఖఉక్కును అమ్మకానికి పెట్టడం, అమరావతికి నిధులు ఇవ్వడంలోను రైల్వేజోన్ , రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవన్నీ పార్లమెంట్ సాక్షిగా విభజన చట్టంలో ఇచ్చిన హామీలు కాదా అని ప్రశ్నించారు. వీటిలో ఒక్కటి కూడ అమలు చేయకపోగా పెట్రోల్, డీజీల్, గ్యాస్ ధరలు పెంచి వినియోగదారులకు గుదిబండలా తయారయిందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నింటి పేదలుకొన లేని స్థితి కొట్టు మిట్టాడు తున్నారన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో 30వతారీఖువరకు జరిగే అంధోళన కార్యక్రమాల్లో ప్రజలందరు పాల్గొని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రజలందరూ మూకుమ్మడిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అద్యక్షులు మధుయాదవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా జనరల్ సెక్రెటరీ చిరంజీవి, నేసే మధు, మండల సహాయ కార్యదర్శి ఓబులపతి, వెంకటరెడ్డి, లక్ష్మీ రంగయ్య, నారప్ప, రామ సుబ్బారెడ్డి, శంకర, కుళ్లాయప్ప, బయన్న, స్వరనాగప్ప, నాగబయన్న, కుల్లాయప్ప, రాజారాం, నాగరాజు, అజయ్, చెన్నప్ప, తాతయ్య, దుబ్బన్న, మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం అర్బన్: బీజేపీ ప్రభుత్వ మతోన్మాద విధానాలు, ప్రధాని మోదీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం అనివార్యమని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున అన్నారు. ఈమేరకు శుక్రవారం అనంతపురం రూరల్ మండల పరిధిలోని కాటిగాని కాలువ, చిన్నంపల్లి, సజ్జల కాలువ,పాత కురుగుంట, వైయస్సార్ కాలనీ,ఐజి నగర్, అక్కంపల్లి గ్రామాల్లో సీపీఐ నాయకులు ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. రాప్తాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి రామకృష్ణ,సహాయ కార్యదర్శి శ్రీకాంత్,రూరల్ మండల కార్యదర్శి రమేష్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు చలపతి, వెంకటనారాయణ,మహిళా సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి శారద,సీనియర్ నాయకులు ఎర్ర పోతన్న, నారాయణస్వామి, అక్కులన్న, నరసింహులు, రెడ్డప్ప, నాగభూషణ, శంకర, విజయ్, సల్మాన్, గోపాల్, అంజి, రంగా, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజల వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలంటే నరేంద్ర మోడీ హటావో దేశం కి బచావో అన్న నినాదంతో దేశ ప్రజలు ముందుకు సాగాలని సిపిఐ, సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉరవకొండ పట్టణంలో జరిగిన ప్రచారంలో సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్, ఉరవకొండ కార్యదర్శి తలారి మల్లికార్జున, వజ్రకరూరు కార్యదర్శి సుల్తాన్, సిపిఎం పార్టీ నాయకులు మధుసూదన్ నాయుడు రంగారెడ్డి, సీనప్ప నాయకులు పాల్గొన్నారు.

గుమ్మగట్ట : మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రచార బేరి కార్యక్రమం జరిగింది. అందులో భాగంగా శుక్రవారం మండల కేంద్రం గుమ్మగట్టలో జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సాగునంపుదామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, సిపిఐ తాలూకా సహాయ కార్యదర్శి గురుస్వామి, రాయదుర్గం పట్టణ ఇంచార్జ్ నరసింహులు, మండల కార్యదర్శి తిప్పేస్వామి, సిపిఐ నాయకుల సుజాత ,పార్వతి పాల్గొన్నారు.

యాడికి: పెద్దవడుగూరు మండల కేంద్రంలోని గంగమ్మ ఆలయం ఆవరణములో సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార భేరి గోడ పోస్టర్లు శుక్రవారం సిపిఐ, సిపిఎం నాయకులు విడుదల చేశారు. సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి వెంకట రాముడు నాయకులు నారాయణ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోలా రంగస్వామి, ముత్యాల రెడ్డి, నారాయణస్వామి, ఆదినారాయణ యాదవ్, రంగనాయకులు, అల్లా బకాష్, శేషు, శ్రీనివాసులు రెడ్డి, మల్లికార్జున, సిపిఎం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు నిర్ణీత గడువులోపు పూర్తి చేయండి



విశాలాంధ్ర-డి.హీరేహాళ్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ నిర్మాణాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపిడిఓ బాస్కర్‌బాబు, తహసీల్దార్ బసవకుమార్, విస్తరణ అధికారి బలరాం తదితరులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలములోని గ్రామ సచివాలయలలో పనిచేస్తున్న ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో గృహ నిర్మాణాలు గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలములో మంజూరైన హౌసింగ్ లెఅవుట్ల యందు లబ్దిదారులకు అన్ని సదుపాయాలతో గృహాలను నిర్మించి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయుటకు కృషి చేయాలని కోరారు. అశ్రద్ధ వహించు వారిపై తగు క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా స్వంత స్థలాల్లో పట్టాలు కలిగిన లబ్దిదారుల వివరాలను త్వరితగతిన ఆన్లైన్ నందు నమోదుచేసి గృహ నిర్మాణాలు మొదలు పెట్టాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

షాదీ ఖానా నిర్మాణం జరిగింది టీడీపీ హయాంలోనే

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలో మైనార్టీల సంక్షేమం కోసం మసూద్ స్వామి షాది ఖానా మొత్తం 30 లక్షల రూపాయలతో తెలుగుదేశం ప్రభుత్వంలో మైనార్టీల సంక్షేమం కోసం నిర్మించిన షాది ఖానా పూర్తి అయినప్పటికీ ప్రారంభించే సమయానికి సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున ప్రారంభించలేక పోయాం. ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ఆగమేఘాల మీద (20-07-2019)న నియోజకవర్గ శాసనసభ్యురాలు జొన్నలగడ్డ పద్మావతి షాది ఖానా ప్రారంభించారని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఇప్పటికి సరిగ్గా 3 సంవత్సరాల 9 నెలలు కావస్తున్నా ఎందుకు మైనార్టీ సోదరులకు షాదిఖాన అప్పగించలేకపోయాని, శింగనమల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో గార్లదిన్నె మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రస్తావిస్తూ శింగనమల మండల కేంద్రంలో షాదీ ఖానా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం లో పూర్తి చేసినప్పటికీ, వైసిపి ప్రభుత్వం షాది ఖానా ప్రారంభించి మైనార్టీలకు ఎందుకు అప్పజెప్పడం లేదని వ్యాఖ్యానించారు. షాదిఖాన వలనమైనార్టీలకు, వివాహాలకు, ఇతర శుభకార్యములకు, మసూద్ స్వామి ఉరుసు కార్యక్రమాలకు ఉపయోగపడేదని ఇలాంటి కార్యక్రమాలకు నోచుకోలేని ఈ షాదీ ఖానా ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో షాదిఖాన దగ్గర సెల్ఫీ కార్యక్రమం నిర్వహించానని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు అన్నారు.

ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయి

జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు డ్యామ్‌కు సాగునీరు అందించే పనులు ఎక్కడ వరకు వచ్చాయి

నాలుగు రిజర్వాయర్లంటివి నాలుగడుగుల పని కూడా జరగలేదు

రాప్తాడు ఎమ్మెల్యేకు మాజీ మంత్రి పరిటాల సునీత సెల్ఫీ ఛాలెంజ్

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాటలు కోటలు దాటితే చేతలు గడప కూడా దాటవని... మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శించారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు రిజర్వాయర్ కు నీరు అందించే ప్రాజెక్టుకు సంబంధించిన కాల్వ వద్ద నుంచి ఆమె ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి సెల్ఫీ చాలెంజ్ విసిరారు. తెలుగుదేశం పార్టీ హయంలో 804 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. జీడిపల్లి జలాశయం నుంచి నేరుగా పేరూరు జలాశయానికి నీరు అందిస్తూ మధ్యలో పుట్టకనుమ, సోమర వాండ్లపల్లి రిజర్వాయర్లను నిర్మాణం చేపట్టాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు భూసేకరణ నిధులు కూడా కొంతమేర కేటాయించింది. అప్పట్లో 30% వరకు కాలువ పనులు కూడా జరిగాయి. అయితే వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టు డిజైన్ పూర్తిగా మార్చారు. మధ్యలో పుట్టకనుమ రిజర్వాయర్ తీసివేసి ముట్టాల, తోపుదుర్తి, దేవరకొండ రిజర్వాయర్లు నిర్మించాలని నిర్ణయించారు. కానీ ఇప్పటివరకు దానికి సంబంధించిన ఏ ఒక్క పని పూర్తి కాలేదు. ఇదే అంశం మీద మాజీ మంత్రి పరిటాల సునీత గతంలో కాలువ పనులు నిలిచిన చోటు నుంచి సెల్ఫీ చాలెంజ్ విసిరారు. మీరు నిర్మిస్తామన్న ప్రాజెక్ట్ ఏమైందని ప్రశ్నించారు మరో ఏడాదిలో మీకు అధికారం ముగుస్తుందని ఈ లోపు మీరు ఎంత పని చేయగలుగుతారని ఆమె ప్రశ్నించారు. నిత్యం పరిటాల కుటుంబం పై విమర్శలు చేస్తూ కోటలు దాటేల మాటలు మాట్లాడడం కాదని చేతల్లో పని చూపించాలని సూచించారు...

మేము చేసిన అభివృద్ధి చూడండి: రాప్తాడు నియోజకవర్గంలో మేము చేసిన అభివృద్ధి పనులు చాలా ఉన్నాయని అందుకు ప్రత్యక్ష ఉదాహరణగా మీకు ఒక సెల్ఫీ చాలెంజ్ విసురుతున్నామని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు రామగిరి మండలం, నసనకోట గ్రామం వద్ద బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల వద్ద నుంచి ఆమె సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. 2018 ఫిబ్రవరిలో సుమారు 14.50 కోట్లతో ఈ పాఠశాల నిర్మించామని, ఈ పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులు చదువుకుంటున్నారని అన్నారు. ఇలాంటి సంక్షేమం మీరు నియోజకవర్గంలో ఏమైనా చేశారా అని ఆమె ప్రశ్నించారు. నిత్యం మీ అన్నదమ్ములు దోచుకోవడం తప్ప నియోజకవర్గంలో మీరు చేసింది ఏమీ లేదని ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. కనీసం ఉన్న ఈ కాస్త గడువులో అయినా ప్రజలకు కొంతైనా మంచి చేయండని హితవు పలికారు

లేగ దూడల ప్రదర్శన



విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాల్ గ్రామం నందు జాతీయ పశు కృత్రిమ గర్భధారణ కార్యక్రమముద్వారా పుట్టిన లేగదూడల ప్రదర్శనకార్యక్రమం శుక్రవారం మండల పశు వైద్యాధికారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. బొమ్మానహాల్ పశువైద్యశాల డాక్టర్ బి. వెంకట రెడ్డి పేయ్యదూడల యాజమాన్యం ,పోషణ ,వ్యాధులు మరియు వాటి నివారణ గురించి వివరించారు. అనంతరం జిల్లా పశు గణాభివృద్ధిసంస్థ అధికారి డాక్టర్ టి.వి. సుధాకర్ లింగ నిర్ధారిత వీర్యం యొక్క ప్రాధాన్యతను పాడి రైతులకు వివరించి అవగాహన కల్పించారు. లింగ నిర్ధారిత వీర్యం ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించినచో 95 శాతం ఆడదూడలు పుట్టేఅవకాశం ఉందని కేవలం ఐదు శాతం మాత్రమే మగధూడలు పుట్ట వచ్చునని, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థఅధికారి డాక్టర్ టి.విసుధాకర్ రైతులకు వివరించడం జరిగింది. పాడి పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు కూడా చేయడం జరిగింది. లేగ దూడల యజమానులకు, బహుమతులు , కాల్షియం టానిక్కులు మరియు నట్టల నివారణ మందులు ఉచితంగా అందజేయడం జరిగింది. మండల కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, సర్పంచ్ కోటేశ్వర్ రెడ్డి, పశువైద్య సిబ్బంది నరేష్ , రాజప్ప ,రవి , బసవరాజు , పాల్గొన్నారు.

కులమతాలకతీతంగా ప్రజా సేవ



విశాలాంధ్ర-తాడిపత్రి: కులాలకుతీతంగా పేద ప్రజల సేవే తమ లక్ష్యంగా కొనసాగుతామని ఫయాజ్ భాషా సేవ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఫయాజ్ భాష చెప్పారు. శుక్రవారం పట్టణంలోని అబ్దుల్ కలాం ఆజాద్ షాది ఖానాలో ఫయాజ్ భాష సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టిక ఆహారం పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫయాజ్ భాషా సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఫయాజ్ భాష ప్రభుత్వ ప్రధాన వైద్యురాలు రామలక్ష్మమ్మ, డబ్ల్యూహెచ్వో కన్సల్టెన్సీ డేనియల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ క్షయ వ్యాధి గ్రస్తులు క్షయ వ్యాధి నయం కావాలంటే మందులతోపాటు పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో ముఖ్యమని అలాంటి పౌష్టికాహారం పంపిణీ చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ా వైద్యులు సుధాకర్ రెడ్డి, ఈస్దాని వక్ బోర్డు ప్రెసిడెంట్ షాషావలి వైస్ ప్రెసిడెంట్ వై. మహబూబ్ బాషా వైసిపి నాయకులు చవ్వా రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి అస్లాం, షామీర్, జానీర్, రియాజ్, కొడవండ్లపల్లి వలి పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మహాత్మ ప్రైవేట్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఉరవకొండ మండలం బూదగవి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అందులో భాగంగా గ్రామాన్ని దత్తుపత్తి తీసుకొని వివిధ అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. స్వచ్ఛభారత్, కోవిడ్ జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం, చెట్లు నాటే కార్యక్రమాలతో పాటు తదితర అనేక అంశాలపై ప్రజలకు అవగాహనకల్పిస్తున్నారు. శుక్రవారం గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బసవరాజు, ఏవో కేకే ప్రసాద్, కరస్పాండెంట్ షాజహాన్,ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఇషాక్ అహ్మద్, సత్యనారాయణ కళాశాల సిబ్బంది, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర - హిందూపురం: హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని సూపర్ బి స్పిన్నింగ్ మిల్ ముందు ఏఐటీయుసి ఆధ్వర్యంలో మిల్లు గేటు ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈధర్నా కార్యక్రమానికి హాజరైన ఏఐటీ యూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ,సూపర్ బీ మిల్లు కార్మికులకు యాజమాన్యం ఫ్యాక్టరీలో పనిచేసిన కార్మికులందరికీ గ్రాట్యూటీ వెంటనే ఇవ్వాలని, ఏఐటీయూసీ నాయకులు మహిళా కార్మికుల తో కలిసి సూపర్ బి మిల్లు గేటు ముందు ఉదయం 11 గంటల నుండి 3 గంటల వరకు ధర్నా చేశారు. ధర్నా చేస్తున్న కార్మికుల వద్దకు యాజమాన్యం వచ్చి 15 రోజుల్లోపు సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.15 రోజుల తర్వాత కార్మి కులకు యాజమాన్యం న్యాయం చేయలేనిపక్షంలో కార్మికు ల పక్షాన గేటు ముందు టెంట్ వేసి కార్మికులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని తెలిపారు. ఐదు నుండి 20 సంవత్సరాలు పాటు పని చేయించుకుని బాగా లాభాలు గడించి ఇప్పుడు మాత్రం కార్మికులను రోడ్డు పాలు చేస్తే సహించేది లేదని ఉద్యమాన్ని కార్మికుల తరఫు న ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్మికులకు సెటి ల్మెంట్ చేయకుండా, నిర్లక్ష్యంగ మహిళా కార్మికులకు సరైన పద్ధతిలో న్యాయం చేయాలని, అప్పటివరకు కార్మికులకు అండగా ఏఐటియుసి నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఇస్మాయిల్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చలపతి, చేనేత కార్మిక సంఘం కో కన్వీనర్ వెంకటేశప్ప, ఫక్రుద్దీన్, మహిళా కార్మికులు రామలక్ష్మి,ఆశ, రాజేశ్వరి తోపాటు పాల్గొన్నారు.

మే డే బహిరంగ సభను జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-కదిరి : కదిరి పట్టణంలో ఈ నెల 30న జరిగే మే డే బహిరంగ సభను జయ ప్రదం చెయ్యాలని సీపీఐ జిల్లా

కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్ తెలిపారు. శుక్రవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులకు 8గంటల పని విధానం కోసం 1886లో మే 1న వేలాది మంది కార్మికులు ఆందోళనకు ఉపక్రమించిన నేపథ్యంలో షికాగో నగరంలో మహా ప్రదర్శన నిర్వహించారని ప్రదర్శన ఉధృతంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పులలో దాదాపు 8 మంది చనిపోయారన్నారు. ఈ సంఘటన అనంతరం 1889 నుండి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలు ప్రదర్శనలో వేలాది మంది కార్మికులు పాల్గొని మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవం గా జరుపుకోవాలని తీర్మానించారన్నారని తెలిపారు. కార్మికులు సాధించిన విజయాలకు సంకేతంగానే 1900శతకం నుండి మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవం గా ఆనవాయితిగా వస్తుందన్నారు. ఇదే స్ఫూర్తితో భారతదేశంలో కార్మికులంతా ఏకమై అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ)1920 అక్టోబర్ 31న దేశ వాణిజ్య రాజధాని ముంబైలో ఏర్పాటు చేసి హక్కుల కోసం అనేక చట్టాలను సాధించుకోవడం జరిగిందని తెలిపారు. బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఓబులేసు, ఏఐటీయూసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె. రాజా రెడ్డి హాజరు కానున్నారని ఈ నెల 39న జరిగే బహిరంగ సభకు విద్యార్థులు యువతి యువకులు కార్మికులు ప్రజాస్వామిక వాదులు, మున్సిపల్ కార్మికులు, ప్రజలు పాల్గొని జయ ప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సురేంద్ర, ఏఐటీయూసీ ఆటో యూనియన్ జిల్లా కన్వీనర్ మధు నాయక్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కదిరప్ప,సహాయ కార్యదర్శి రాజేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర, ఏఐవైఎఫ్ నాయకులు కుళ్లాయప్ప,ఎల్ వి రమణ, హాసన్ తదితరులు పాల్గొన్నారు.

మండల కార్యదర్శిగా చల్లా శ్రీనివాసులు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: సిపిఐ పార్టీ ముదిగుబ్బ మండల కార్యదర్శిగా చల్లా శ్రీనివాసు లను, సహాయ కార్యదర్శిగా తిప్పయ్యను ఎంపిక చేసినట్లు సిపిఐ సత్య సాయి జిల్లా

కార్యదర్శి వేమయ్య యాదవ్ శుక్రవారం ముదిగుబ్బలో జరి గిన పార్టీ సమావేశంలో విల ేకరులకు తెలిపారు. సిపిఐ మండల నూతన కార్యదర్శిగా ఎన్నికైన చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను మండల కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు సిపిఐ సత్య సాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం చల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో సిపిఐ పార్టీ అభివృద్ధికి కృషి చేయడమే కాక ప్రజా సమస్యలను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.సిపిఐ ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి మధు తో పాటు స్థానిక నాయకులు బాబు, కిష్టయ్య, రామకృష్ణ, శ్రీరాములు, ఆ దెప్ప, బండల వెంకటేశులు, మున్ ఆఫ్ సిపిఐ నాయకులు, పాల్గొన్నారు.

ఎంపీ ఇంటిని ముట్టడిస్తాం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: త్వరలో ఎంపీ రంగయ్య ఇంటిని ముట్టడిస్తామని జీవీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దుంగావత్ బాలాజీ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గిరిజనులు ఓట్లతో గెలిచి గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. వాల్మీకి, బోయలకు ఏ పార్టీ టికెట్ ఇచ్చినా వారిని చిత్తుచిత్తుగా ఓడిస్తాం అని సవాల్ విసిరారు. అనంతపురం పార్లమెంట్లోని అన్ని కులాలకు ఎంపీ నో లేకపోతే కేవలం వాల్మీకి బోయలకు మాత్రమే ఎంపీ నో మాకు అయితే అర్థం కావడం లేదు అని దుయ్యబట్టారు. అవసరమైతే గిరిజనులంతా ఏకమై ఎన్నికలను బహిష్కరించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు.

వేసవితో జాగ్రత్తగా వుండాలి

విశాలాంధ్ర - అగళి : ప్రస్తుతం ఎండలు మండుతునందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కరిదాశనపల్లి గ్రామం లో పర్యటించి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ పరీక్షల ను పరిశీలించారు. పాఠశాలల్లో 46 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు చేశారు. అనంతరం గ్రామంలో జరిగిన డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శివానంద, డాక్టర్ గాయత్రి, పీహెచ్ఎన్ లక్ష్మీదేవి, సూపర్వైజర్ రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ క్యాడెట్లుగా ఎంపిక

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 11వ

తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ఎన్ సిసి విభాగంలో ఉత్తమ క్యాడెట్లుగా ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ నాగరాజు శుక్రవారం తెలిపారు. విద్యాలయంలో 11వ తరగతి చదువుతున్న మాస్టర్ సి.ప్రవీణ్ కుమార్ క్యాడెట్ వెల్ఫేర్ సొసైటీ కింద ఉత్తమ క్యాడెట్గా ఎంపికయ్యారని ఆయన పేర్కొన్నారు. ఉత్తమ క్యాడెట్గా ఎంపికైనందుకు 6(ఎ) బెటాలియన్ ఎన్ సిసి కల్నల్ సందీప్ ముంద్రా రూ.4 వేలు చెక్కును తన చేతులు మీదుగా పంపిణీ చేసారు.అదేవిధంగా 11వ తరగతి చదువుతున్న మాస్టర్ కే.వసంత కుమార్ ద్వితీయ స్థానం సంపాదించి తగిన బహుమతిని అందుకున్నారని. పేర్కొన్నారు. వీరిని ఎన్ సిసి ఆఫీసర్లు ఆసఫలీ మస్తాన్, అంబురాజన్లు అభినందించారు.ఇటువంటి పిల్లలు ఎన్ సిసి లో,నవోదయ విద్యాలయంకు గర్వకారణమని కొనియాడారు. చదువుతో పాటు విద్యార్థులకు సర్వోతోముఖాభివృద్ధికి తోడ్పుతాయని ఆనందం వ్యక్తం చేసారు.

ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలో 8 కేంద్రాలలో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేశామని, పట్టణ ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ పట్టణంలో గాంధీనగర్ వార్డు సచివాలయం, రాజేంద్రనగర్ సచివాలయం,పార్థసారధి నగర్-2 సచివాలయం,ఎస్బిఐ కాలనీ వార్డు సచివాలయం, రాంనగర్ వార్డు సచివాలయం,దుర్గా నగర్-2 వార్డు సచివాలయం, ఎల్బికాపురం వార్డు సచివాలయం, బోయ వీధి సచివాలయం లలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున పట్టణ ప్రజలందరూ కూడా ఆధార్ కార్డు చేర్పులు, మార్పులపై చక్కటి అవకాశం ఉన్నందున తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

గ్రామానికి తాత్కాలిక రహదారి

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా స్థానిక పంచాయతీ పరిధి చిన్న కోడి పల్లి గ్రామానికి గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు పెన్నా నదిలో పెద్ద పెద్ద గోతులు పడి రొద్దంకు రావాలన్న విద్యార్థులు, గ్రామస్తులు చాలా ఇబ్బందులు పడేవారు. గ్రామస్తులు కోరిన వెంటనే పంచాయతీ సర్పంచ్ రూప పంచాయతీ నిధుల నుండి పెన్నా నదిలో రెండు రోజుల నుండి జెసిబి ట్రాక్టర్ లద్వారా మట్టి తరలించి తాత్కాలిక రహదారిని ఏర్పాటు చేశారు. ఈ రహదారి పనులను ఎంపీపీ చంద్రశేఖర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గోపాల్ రెడ్డి, మారుతి, నరసింహారెడ్డి, శంకర్, శేషు, తిమ్మారెడ్డి, పెద్ద కోడి పల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

చేనేతలుకు అవగాహన

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: జాతీయ చేనేత ఐక్యవేదిక వారి

ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న చేనేతలుతో సమావేశం నిర్వహించారు. కార్మికుల సమస్యలు బ్యాంకురుణాలు పొందేమార్గాలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఏ.డి రమేష్, జిల్లా ఐక్య వేదిక నాయకులు చౌడయ్య, గంగరాజు కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ

విశాలాంధ్ర -బత్తలపల్లి : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని కదిరి ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్.తిప్పేంద్రనాయక్ ఆరోగ్య కార్యక్రమాల అమలు, పీహెచ్ కి వచ్చే రోగులకు అందుతున్న సౌకర్యాలు, ఎఫ్ ఆర్ ఎస్, సర్వే, స్థానిక ఆసుపత్రిలో జరిగే ప్రసవములు ,లాబ్,ఫార్మసీ లను తనిఖీ చేయడమైనది.సిబ్బందికి తగు సూచనలు ,సలహాలు ఇవ్వడం జరిగినది.వైద్య అధికారి గంగిరెడ్డి, సిబ్బంది ఆయన వెంట పాల్గొన్నారు. అలాగే రామాపురం ఉన్నత పాఠశాలలో 8 మంది విద్యార్థినీ విద్యార్థులకుపాఠశాల హెచ్ ఏం శ్రీరాములు ,సర్పంచ్ సరస్వతి, ప్రమీల, భారతిల ద్వారా 8 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు.

మోదీ పాలనకు చరమగీతం పాడాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: భారత ప్రధాని నరేంద్ర మోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడి ప్రధాని పదవి నుండి మోదిని గద్దె దింపే వరకు సిపిఐ పార్టీ అలుపెరగని పోరాటం పోరాటం చేస్తుందని సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నాడు. సిపిఐ పార్టీ ప్రచార బేరి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ముదిగుబ్బ మండల కేంద్రంలో సిపిఐ నాయకులు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, ధర్మవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మధు, ముదిగుబ్బ మండల సిపిఐ కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో అపార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ నాయకులు గుంజేపల్లి కిష్టయ్య, తిప్పయ్య, బాబు, రామకృష్ణ, ఆ దెప్ప, బండల వెంకటేశులు, మునాఫ్ తదితర సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: మండల పరిధిలోని కోడికొండ చెక్ పోస్ట్ ఆటో యూనియన్ ఆవరణములో సిపిఐ జిల్లా రైతు సంఘం నాయకుడు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ప్రచార భేరి గోడ పోస్టర్లు శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీని గద్దెదింపండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాల పై ఏప్రిల్ 14 నుండి 30వ తేదీ వరకు ప్రచార భేరిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి ప్రత్యేక హొదా విభజన హామీలు నెరవేర్చడం లేదన్నారు. రాజధాని సంగతిని పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రజాభేరి పాదయాత్రలో గ్రామ గ్రామానికి వెళ్లి ప్రతి ఒక్కరిని చైతన్య పరుస్తామన్నారు. సిపిఐ నాయకులు రహంతుల్లా, నాగిరెడ్డి, బాలచంద్ర, పురుషోత్తం, గణేష్, చంద్ర, నారాయణ పాల్గొన్నారు.

నల్లమాడ: ప్రజావ్యతిరేక నిరంకుశ మతోన్మాద బీజేపీని సాగనంపుదాం దేశాన్ని కాపాడుకుందాం అంటూ శుక్రవారం సీపీఐ పుట్టపర్తి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అంజినేయులు పిలుపునిచ్చారు. మండల సీపీఐ మండల కార్యదర్శి కుంచపు చంద్ర ఆధ్వర్యంలో సీపీఐ పార్టీ ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. తొలుత బీసీ హాస్టల్ నుంచి వైఎస్ఆర్ సర్కిల్ వరకు ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి చేయడం లో విఫలమైందన్నారు. నిత్యావసర వస్తువుల,గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. నరేంద్ర మోదిని గద్దె దింపడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ఆయాషాబ్, ఓడిచెరువు సీపీఐ మండల కార్యదర్శి చలపతి, సహాయ కార్యదర్శులు వెంకటరమణ, రమణ నంజప్ప, మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి , సీపీఐ మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా నరనాగేపల్లి గ్రామ సచివాలయ పరిధి కనుమరలో రాష్ట్ర వైఎస్ఆర్సిప ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నేమా భవిష్యత్ కార్యక్రమం కన్వీనర్ తిమ్మయ్య, సీనియర్ నాయకులు నగరూరు నారాయణరెడ్డి, నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, శంకర్ రెడ్డి, హనుమంతు, రామాంజి, సోము, సంజీవ తదితరులు ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు ద్వారా ఆయా ఆయా ఇంట్లో ఎంత లబ్ధి పొందినారు వివరిస్తూ అర్హత కలిగి నవరత్నాలు తదితర పథకాలు అందకపోతే ఎందుకు అందలేదని విషయాలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సంక్షేమ పథకాలు అందేందుకు కృషి చేస్తామని, ప్రతి ఇంటికి వెళ్లి అడిగి తెలుసుకుని, జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్ను అంటించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెనుకొండ: మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని గురువారం రాంపురం సచివాలయం పరిధిలోని మరవపల్లి, కాలనీలో వైసీపీ నాయకులు నారాయణ,సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన స్టిక్కర్లు మరియు కిట్లను పంపిణీ చేశారు.నాయకులు వెంకటేష్, పాల నారాయణప్ప, ఆంజనేయులు, పెద్ద ఆంజనేయులు, బోయ రాము, వీర జిన్న, అంజి, డీలర్ వెంకటేష్, మల్లయ్య, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

లేపాక్షి శిల్పకళ మహా అద్భుతం

విశాలాంధ్ర-లేపాక్షి: ఆకట్టుకునే శిల్పకళ సంస్కృతి సాంప్రదాయాలకు

నిలువెత్తు రూపమైన లేపాక్షి దేవాలయం మహా అద్భుతమని సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం లేపాక్షి దుర్గ వీరభద్రేశ్వర స్వాముల ఆలయాన్ని అయినా సందర్శించారు. అక్కడ శిల్పకళని పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్ పాటు కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికారు. ఆలయ ప్రాశస్త్యం. చరిత్ర దేవాలయ నిర్మాణం, కట్టడాలు, సోమవార మండపం, విజయనగర సామ్రాజ్యంలో ఆలయానికి ఉన్న ప్రాధాన్యత, పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మండపం, లతా మండపం, ఏడు సిరుల నాగేంద్రుడు. కుడ్యవర్ణ చిత్రాలు, శిల్ప సంపద, వాస్తు నిర్మాణశైలి, వ్యాపార వాణిజ్య, ఆధ్యాత్మిక కళలకు ఉన్న కీర్తి, ఏకశిలా వినాయకుడు, విశిష్టత, వేలాడే స్తంభం తదితర వివరాలను గైడ్ కలెక్టర్కు వివరించారు. అనంతరం సందివిగ్రహం. జటాయువు పక్షి, దీంపార్కును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి నాగేశ్వరరెడ్డి.. టూరిజం మేనేజర్లు శరత్. లక్ష్మణరావు. ఆలయ ఈఓ నరసింహమూర్తి, తహసిల్దార్ బాబు.విఆర్ రమేష్ తదితరులు ఆయన వెంట వున్నారు.

హెచ్ఐవిపై అవగాహన

విశాలాంధ్ర-లేపాక్షి: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి ఆదేశాల మేరకు మండలంలోని గోపిందేవరపల్లిలో శుక్రవారం ఉదయం చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో హెచ్ఐవిపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా మొబైల్ ఐసిటిసి ద్వారా 56 మందికి హెచ్ఐవి ఉచిత రక్త పరీక్షలు చేయించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మొబైల్ ఐసిటిసి కౌన్సిలర్ రాజగోపాల్, సబ్ సెంటర్ స్టాఫ్ హరి, ఎంఎలాచ్పీ శర్వాణి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-కదిరి: గాండ్లపెంట మండల కటారుపల్లి సచివాలయ

పరిధిలోని ఉన్న కస్తూరి బాయ్ పాఠశాలను మం డల ఎంపీడీవో అంజ నప్ప ఆకస్మిక తనిఖీ చేశారు.తనిఖీల్లో భాగంగా విద్యార్థులకు వివిధ పాఠ్యాంశాలని ప్రశ్నలు సంధించి జవాబులు అడిగి తెల్సుకొన్నారు. విద్యార్థులకు అందించే సౌకర్యాలు, ప్రతిరోజు అందించే భోజనం మెను గురించి ఉపాధ్యాయ బృందంతో సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యాభ్యాసం లో వెనకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అందరూ ఏ గ్రేడ్ లోకి రావాలని, విద్యతో పాటు క్రీడలు వ్యాయామాలు, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, కంప్యూటర్ విద్య తదితర అంశాలలో విద్యార్థులకు మెరుగుపరచాలని సూచించారు. డిజిటల్ క్లాసుల నిర్వహణ కోసం కంప్యూటర్లు సమకూర్చాలని ఉపాధ్యాయులు ఎంపీడీవో దృష్టికి తీసుకరాగా.ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారు.

బీసీలను ఎస్టీ జాబితాలో చేర్చొద్దు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గానికి చెందిన ఆల్

ఇండియా బంజారా సేవా సమితి కమిటీ పిలుపుమేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టాలని పెనుకొండ పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము ఇటీవల బిసి కులాలను ఎస్టీ జాబితాలో కలపు రాదని నిరసన చేపట్టడానికి పెద్ద ఎత్తున బంజారా లు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమం పెనుకొండ కమిటీ అధ్యక్షులు శ్యాంసుందర్ నాయక్, జనరల్ సెక్రెటరీ గంగాధర్ నాయక్, జాయింట్ సెక్రెటరీ సాయిరాం నాయక్ ,గౌరవ అధ్యక్షులు పోలీస్ నారాయణ నాయక్, ఉపాధ్యక్షులు జండా నాయక్, జాయింట్ సెక్రెటరీ సుధాకర్ నాయక్, ట్రెజరీ రామచంద్రనాయక్, కలసి జిల్లాలో ధర్నాలో లంబాడీల ఆడ మగ పిల్లల్లో అందరూ కలిసి ధర్నా చేసి రాష్ట్ర ప్రభుత్వము చేసిన బోయ వాల్మీకి బెంతు ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని,అంశాన్ని అసెంబ్లీలో తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని, ఈ డిమాండ్ల సాధనకు ధర్నాలో పాల్గొననున్నారు.

జాతీయ పౌర సేవల దినోత్సవం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం నందు శు

క్రవారం 16వ జాతీయ పౌర సేవల దినోత్సవం సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయం నందు సబ్ కలెక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో ఉద్యోగస్తులతో ప్రమాణం చేయించారు. ప్రభుత్వ ఉద్యోగులు అందరూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి తద్వారా ప్రజలు వారి వారి ప్రాథమిక హక్కులను పొందేలా చూడాల్సిన ఉద్దేశంతో జాతీయ పౌర సేవల దినోత్సవం జరుపుకుంటున్నామని, ప్రజల యొక్క హక్కులు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులదని ఆయన తెలిపారు.

వాహనాల తనిఖీ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పోలీసు సిబ్బంది ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం మడకశిర రోడ్డు నందు విస్తృతంగా వాహనాలు తనిఖీ చేశారు. డ్రైవర్లకు పోలీస్ నిబంధనల ప్రకారం నడు సుకోవాలని, అందరికీ తప్పకుండా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనాలకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనాలలో ఇద్దరి కంటే ఎక్కువ మంది ప్రయాణించకూడదని, అలాగే వాహనదారులు ఎప్పటికప్పుడు పోలీసులు విధించిన చలానాలు కట్టుకోవాలని, డ్రైవర్లకు దిశా నిర్దేశం చేశారు. అలాగే డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రమేష్, మారుతి రావు, ఆదినారాయణ, సునీల్ నాయక్ పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలకు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - అగళి : అగళి చెరువుకు నిరందించే సువర్ణ ముఖి నదిపై అక్రమ కట్టడాలు కట్టుతు అగళి చెరువకు నీరు చేరకుండా కర్ణాటక రైతులు అడ్డుకొంటున్నారని వెంటనే చర్యలు తీసుకొని అగళి పరిసరాల రైతులకు న్యాయం చేయాలని ఎంపీపీ రేణుక కామరాజు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. వర్షా కాలంలో సువర్ణ ముఖి నది దగ్గర తెగిన కట్టడాలను అగళి రైతులు మారమ్మత్తు కు వెళ్లితే అక్కడి రైతులు గొడవకు దిగి బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. నాటి బ్రిటిష్ పాలనలోనే అక్కడ నీటిని కర్ణాటక రైతులు ఆంధ్ర రైతులు సమానంగా ఉపయోగించుకొనే విదంగా చట్టం చేసారన్నారు. కానీ వాటిని పట్టించుకోకుండా కర్ణాటక ప్రాంత రైతులు అగళి చెరువు కు నీళ్లు రాకుండా అడ్డుకొంటున్నారని పిర్యాదు లో పేర్కొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణములో 23వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు లయన్స్ క్లబ్ వారికే ఉచిత కంటి శాస్త్ర చికిత్స శిబిరమును నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు చందా నాగరాజు, కార్యదర్శి గూడూరు మోహన్ దాస్, కోశాధికారి గూడూరు రాజగోపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ క్యాంపు దాతగా కీర్తిశేషులు నాగభూషణం జ్ఞాపకార్థం వారి కుమారులు జగదీష్ వ్యవహరిస్తారని తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: నిన్న రోడ్డు ప్రమాదంలో మరణించిన జోగన్న పేట పంచాయతీ వార్డు మెంబర్ దొడెప్ప కుటుంబానికి రూ.50 వేలు ఆర్థికసాయం ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి ప్రకటించారు. ఇచ్చిన మాట మేరకు ఎంపీపీ రమణా రెడ్డి, సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, సానే హరినాథ్ రెడ్డి, తీరుపాల్ రెడ్డిలు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఎమ్మెల్యే అందించిన ఆర్థిక సాయం రూ.50 వేలును వారి చేతులు మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇచ్చినమాట ప్రకారం కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

న్యాయం జరిగేలా విధులు నిర్వర్తించాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ప్రజలకు న్యాయం జరిగేలా పోలీసులు తమ విధులను నిర్వర్తించాలని డిఐజి అమ్మి రెడ్డి, ఎస్పీ.. మాధవరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం రాత్రి ఆకస్మికంగా రూరల్ పోలీస్ స్టేషన్లో తనిఖీ చేశారు.ఇటీవల రూరల్ పోలీస్ స్టేషన్ మార్పు రావడం, ఉన్న దానినే సమర్థవంతంగా సర్దుబాటు చేయడంలో రూరల్ ఎస్సై ప్రదీప్ కుమార్ను అభినందించారు. అనంతరం రూరల్ స్టేషన్ పరిధికి సంబంధించిన పలు రికార్డులను అధికారులు పరిశీలించారు. డిఎస్పి హుస్సేన్ పీరా,రూరల్ ఎస్సై ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్య పథకంపై అవగాహన

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందే ప్రతిష్టాత్మకమైన అనాథ తల్లి లేదా తండ్రి లేని పిల్లల కోసం మిషన్ వాత్సల్య పథకంపై శుక్రవారం బిజెపి నాయకులు పట్టణంలో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదేశాల మేరకు 21వ వార్డు 24వ వార్డులలో ప్రజలకు ఈ పథకముపై అవగాహన కల్పించారు. అనంతరం దరఖాస్తులు కూడా అందజేశారు.ఈ పథకం వలన నెలకు 4000 రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పథకము పట్ల ప్రజలు కూడా విశేష స్పందన రావడం పట్ల బిజెపి శ్రేణులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.బిజెపి నాయకులు డిష్ రాజు, గంధమనేని నారాయణస్వామి, రాప్తాటి రాము, నిరంజన్ యాదవ్, పూజారి మల్లికార్జున, ఆటో రషీద్, దంపెట్ల అంజి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: మండల పరిధిలోని చింతలపల్లి గ్రామానికి చెందిన అన్నమనేని పుల్లానాయుడు రెండు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ శుక్రవారం ఆ గ్రామానికి చేరుకుని పుల్లానాయుడు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మీ కుటుంబానికి అండదండలుగా ఎల్లప్పుడూ ఉంటానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పతకమూరి సుబ్బయ్య,పెద్దప్పయ్య, నారాయణస్వామి, ఆంజనేయులు, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, శివయ్య, నారా కొండయ్య, చల్లా వెంకటేష్, చక్కరయ్య, రంగయ్య, అశ్వత నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని సూగూరు ప్రాంతంలోని

ప్రాథమిక పాఠశాలలో ఏడు రోజుల ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం కార్యక్రమాన్ని,బాలాజీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.వీరభద్రప్ప ప్రారంభించారు. ప్రిన్సిపాల్ ఉపన్యసిస్తూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే సేవా దృక్పథాన్ని అలవర్చుకొని సమాజ సేవకు అంకితం కావాలని, మానవతా దృక్పథంతో ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూగూరు వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరాం రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు సమాజంలోని ప్రజలను చైతన్యవంతులను చేసి, ప్రజల మధ్య సన్నిహిత సంబంధాలు నెలకొల్పేలా ప్రజల యొక్క ఆలోచన విధానాలను మార్పు చేసి, ప్రజలను సమాజ సేవలో భాగస్వాములు అయ్యేవిధంగా కృషి చేయాలని తెలియజేశారు.బాలాజీ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ,సూగూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు చంద్రశేఖర్, రామకృష్ణ, నాగేంద్ర, బాలకృష్ణ,భాస్కర్ తోపాటు అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.